విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 29 జనవరి 2025 | 8 పేజీలు

కదిలిన తిరువూరు

- అర్జీల స్వీకరణకు విశేషమైన స్పందన
- నిరుపేదలకు భరోసా కల్పించిన కమ్యూనిస్టుపార్టీ
- మా పోరాటం ప్రజల పక్షమే
- దోనేపూడి శంకర్

తిరువూరు ఆర్డీవోకు ఇళ్ల దరఖాస్తులు ఇస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడంలేదు, మాటలకే పరిమితం చేతల్లో శూన్యత ప్రధాన సమస్యగా మారిన ఇళ్ల స్థలాలు కేటాయింపులో కాలయాపనకు కారణమైన ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పోరాటాల గడ్డ తిరువూరు కదిలింది. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపులో సీపీఐ చేపట్టిన అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించింది. ఇళ్ల స్థలాలు సాధనలో సీపీఐ ద్వారానే తమ కల సాకారం అవుతుందని ప్రజలు స్వచ్ఛందగా తరలి వచ్చి అర్జీలను సమర్పించారు. ఇందులో భాగంగా నిరుపేదలైన కుటుంబాలకు పట్ట ణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయించాలని స్థానిక ఆర్టీవో కార్యాల యం ఆవరణలో మంగళవారం భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల అర్జీ స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా అధ్యక్షతన వహించారు. పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ ముఖ్య అతిథులకు స్వాగతం పలకగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మరియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనపూడి శంకర్ వేదికను అలంకరించరు. ఇళ్ల స్థలాలు కోసం పెద్దఎత్తున తరలివచ్చిన పేదల అర్జీలను కె రామకృష్ణ స్వీకరించి, ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ నిరుపేదల కోసం నిలబడిన

మిగతా 2 లో ...

జిల్లాను అగ్రగామిగా నిలపాలి

- అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- డీఆర్సీ సమావేశంలో గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసి జిల్లాను అన్నిరంగాలలో సర్వతోము ఖాభివృద్ధిగా చేసి అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, టి.కల్పలతా రెడ్డి, మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, తెనాలి శ్రావణ కుమార్, గళ్లా మాధవి,

మిగతా 2 లో ...

తపాలా శాఖ ఆర్థికంగా
బలోపేతం కావాలి

కేంద్ర మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-తాడేపల్లి : తపాలా శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేం దుకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నాయి. కాస్ట్ సెంటర్

మిగతా 2 లో ...

మంగళగిరిలో ఘనంగా రావుల శివారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణం సీపీఐ కార్యాలయం(వేములపల్లి శ్రీకృష్ణ భవన్) వద్ద ఏర్పాటుచేసిన అమరజీవి రావుల శివారెడ్డి కాంస్య విగ్రహాన్ని సీపీఐ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. మంగళగిరి ప్రాంతం ఎర్రజెండాకి ఒక బలమైన కేంద్రమని అన్నారు. నేడు దేశ, రాష్ట్ర రాజకీయాలలో మతం పేరుతో, కులం పేరుతో, రాజకీయ పార్టీల పేరుతో ప్రజలను విడగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా శ్రమ, ఆర్థిక దోపిడిని, కులపీడనను నిర్మూలించేందుకు సీపీఐ ముందుకు సాగుతుందని వక్తలు తెలిపారు.

వివరాలు మెయిన్‌లో...

ప్రతి ఇల్లు సూర్యఘర్ వెలుగుల హరివిల్లు కావాలి

ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంటిని సూర్య ఘర్ వెలుగులతో నింపి హరివిల్లు మార్చుకోవాలని, సోలార్ ప్యానెల్ కనెక్షన్లకు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశలు పిలుపునిచ్చారు. సూర్యఘర్

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కదిలిన తిరువూరు

పోరాడిన పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ మాత్రమే అని, ప్రతి నిరుపేద కుటుంబాలకి ఇళ్ల స్థలం కేటాయించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కేటాయించిన సెంటు,సెంటున్నర భూములు కాకుండా ఇప్పుడు గెలిచిన కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని అన్నారు . స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు పెరిగిన రేట్లు ఇసుక, ఇటుక ,సిమెంటు, ఇనుము రేట్లు అధికంగా పెరగటంతో ఐదు లక్షలు ఇస్తేనే కానీ సరిపోని పరిస్థితి కనపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా ఇల్లు లేని ప్రతిఒక్కరూ అర్జీలు పెట్టుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా గెలిచినా ఓడిన ఎవరూ చేయలేని పనిని సీపీఐ చేసి పెడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోరాటాలకు పురిటిగడ్డ తిరువూరు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు మొట్టమొదట తిరువూరు నియోజకవర్గంలో సీపీఐ ఎమ్మెల్యేగా గెలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి నాగుల్ మీరా, దళిత హక్కు పోరాట ఆర్గనైజేషన్ కార్యదర్శి బుట్టి రాయప్ప, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి లంక గోవిందరాజు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి షేక్ యాసీన్, తిరువూరు మండల కార్యదర్శి ఎన్ వనమాలి, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్న సాంబశివరావు, విసన్నపేట మండల కార్యదర్శి యం త్యాగరాజు, ఏ కొండూరు మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, ఏఐటియుసి తిరువూరు నియోజవర్గ అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్యకు పరామర్శ

ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు అర్జీలు స్వీకరణ కార్యక్రమం అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సీపీఐ మాజీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్యని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

తపాలా శాఖ ఆర్థికంగా బలోపేతం కావాలి

నుంచి ప్రాఫిట్ సెంటర్‌గా ఎలా చేయాలి అనే అంశంపై పరిశీలన చేశామని గ్రౌండ్ రియాల్టీ తెలుసుకునేందుకు ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని కుంచనపల్లి, ఎర్రబాలెం గ్రామాల్లో గల పోస్టాఫీసులను పెమ్మసాని మంగళవారం పరిశీలించారు. ఉద్యోగుల జీతాలు, ఇన్సెంటివ్‌లు ఎలా అందుతున్నాయి! ఇన్సూరెన్స్‌లు ఎలా జరుగుతున్నాయి! అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులతో మాట్లాడుతూ తపాలా శాఖకు ప్రస్తుతం రూ.13 వేల కోట్లు ఆదాయం ఉంటే, ఖర్చులు రూ.35 వేల కోట్లు ఉన్నాయని, ఈ క్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి శాఖ ఉన్నతికి కృషి చేయాలని చెప్పారు. కాగా పెమ్మసాని రాకను పురస్కరించుకొని తపాలా శాఖలకు వచ్చిన స్థానికులు స్పందిస్తూ తపాలా శాఖ అభివృద్ధికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు, కొల్లి సురేష్, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, తాడేపల్లి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, కానుగోలు కోటేశ్వరరావు, కంచర్ల రంగారావు, అరవపల్లి శ్రీనివాస్, శంకరశెట్టి పిచ్చియ్య, ఈపూరి బాబు, దాశెట్టి అరుణ, ఈపూరి బాబు, కంచర్ల రంగారావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, సత్యనారాయణ, అరుణ, తపాల శాఖ సీపీఎంజీ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కె.ప్రకాష్, పోస్ట్‌మాస్టర్ జనరల్ డీఎస్‌వీఆర్ మూర్తి, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ యు.యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా ఎడ్ల పోటీలు

విశాలాంధ్ర-రెంటచింతల: కానుకమాత 175 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు మంగళవారం ప్రారంభించారు. మొదటిగా రెండు పళ్ళ విభాగంలో హెూరాహెూరీగా సాగిన పోటీలలో బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన బోయిన నాగరాజుతో పాటు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంకు చెందిన నల్లబోతు ప్రవీణ్ కుమార్ వృషభాలు 3600 అడుగులు లాగి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచాయి. ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఎడ్ల పోటీలు జరుగుతాయని కానుకమాత కోడెగిత్తల ప్రదర్శన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహంగా జరిగిన ఎడ్ల పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు విశేషంగా తరలివచ్చారు.

జిల్లాను అగ్రగామిగా నిలపాలి

మహ్మద్ నసీర్ అహ్మద్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాధ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇండస్ట్రీయల్, స్కిల్ డెవలప్‌మెంట్, హౌసింగ్, జిల్లా నీటి యాజమన్య సంస్థ, రహదారులు భవనాలు శాఖ, వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, డీఆర్డీఏ, మెప్మా, టూరిజం తదితర అజెండా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ప్రభుత్వం రాజధాని పనులు త్వరలోనే పూర్తి చేస్తుందని, దీనితో జిల్లాలోని ప్రజలా జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమూర్తి అనురాధ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గం పరిధిలో రైతులకు సాగునీరు సక్రమంగా అందించేలా కేడబ్ల్యూ కెనాల్ మరమ్మతులు పనులు చేపట్టాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని రహదారుల మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా లీడ్ బ్యాంక్ మేనేజరు, వ్యవసాయశాఖ బ్యాంకర్లను సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. దుగ్గిరాలలో శుభం కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు పరిహారం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మాట్లాడిన అనంతరం మంత్రి దుర్గేష్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిదులు తెలియచేసిన పలు అంశాలు, సూచనలను పరిష్కార దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు సూర్యఘర్ వెలుగుల హరివిల్లు కావాలి

పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మంగళవారం ఎంపి, కలెక్టర్ పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి గురునానక్ కాలనీ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గురునానక్ కాలనీలో సోలార్ ప్యానెల్‌ను అమర్చిన గృహాన్ని సందర్శించి లబ్దిదారుని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో లబ్దిదారులు ఇంటిపై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉచిత విద్యుత్‌ను పొంది బిల్లులు ఆదా చేసుకోవచ్చున్నారు. తద్వారా ఆర్థిక ప్రయోజనాన్ని పొందేందుకు లబ్దిదారులు రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78వేల రాయితీతో ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర, అదనపు కమీషనర్ డా.చంద్రశేఖర్ యుసిడి పివో వెంకటనారాయణ, జోనల్ కమీషనర్ ప్రభుదాస్, డీఆర్‌డీఏ పీడీ కె.శీనివాస్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఇ ఎ.మురళిమోహన్, కార్పోరేటర్‌లు ఉషారాణి పాల్గొన్నారు.

కమలమ్మకు న్యాయం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తన బంధువుల చేతులో మోసపోయిన కమలమ్మకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్పందన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డీఓకు, కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఆమె అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ కమలమ్మ తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామం దళితవాడలో నివసిస్తుందన్నారు. కమలమ్మ భర్త చనిపోయాడని, పిల్లలు లేరని తెలిపారు. ఒంటరి జీవితం జీవిస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె మేనల్లుడు, మేనల్లుడు భార్య తోకల నిర్మల, భర్త తోకల శ్రీనివాసరావు పేరునా ఉన్న ఇంటిని, ఖాళీ స్థలాన్ని వ్రాయించుకున్నారన్నారు. నన్ను మోసం చేసి నా స్థలాన్ని వేరొకరికి అమ్మి వేశారని ఆమె తెలిపింది. నాకు తిండి లేక ఇబ్బందులుపడుతున్నానని, అనారోగ్యంతో బాధపడుతూ మందు బిళ్ళలకు డబ్బులు లేక బాధపడుతూ ఏ రోజు ఏమవుతుందోనని భయపడుతూ దిక్కుతోచని స్థితిలో బ్రతుకుతూ ఉన్నానని చెప్పడం జరిగిందన్నారు. తక్షణమే అర్జీని పరిశీలించి దళితురాలైన బాధిత కమలమ్మకు ఇంటి స్థలాన్ని తిరిగి ఆమెకు స్వాధీనపరచాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో. తోకల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మునగోటి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల ఆర్సీఎం హైస్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు విజయ రాణి, ఉపాధ్యాయులు కాసు నాగభూషణ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచులతో కూడిన భోజనాన్ని సక్రమంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచి భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ హైస్కూల్ కమిటీ నిర్వాహకులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు మంచి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుతోపాటు ఆటపాట అన్ని రంగాల్లో రాణించాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్లు ఇవ్వండి: సీపీఐ

విశాలాంధ్ర-బొల్లాపల్లి : కూటమి ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి పిన్నెబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని కనుమల చెరువు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలన్నారు. చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని అన్నారు. అనంతరం కనుమల చెరువు సచివాలయంలో అధికారులకు అర్జీలను అందజేశారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి, డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి : sbi.05256@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత: శ్రీ నందిపాటి హనుమాన్, తండ్రి : సాంబశివరావు, ఫ్లాట్ నెం.501, మహావీర్ ఎంపైర్ బ్లాక్-1, వాసవి నగర్, మంగళగిరి రోడ్, గుంటూరు-522001, మరొక చిరునామా : డోరు నెం.75-1-26, గీతా మందిర్ వెనుక, కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర, ఆర్. అగ్రహారం, గుంటూరు-522003.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, గుంటూరు** యొక్క అధీకృత అధికారి **తేది.15-11-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.15-11-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,53,115/- (అక్షరాల ఇరవైరెండు లక్షల యాభైమూడు వేల నూటపదిహేను రూపాయలు మాత్రమే)** ప్లస్ కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥నవి వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **16-01-2025** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.19-01-2025** న **ఈనాడు (తెలుగు దినపత్రిక) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక) విజయవాడ ఎడిషన్‌**లలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.15-11-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులను ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీ నందిపాటి హనుమాన్, తండ్రి : సాంబశివరావుకు చెందిన ఆస్తి.
షెడ్యూలు ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, గుంటూరు మునిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు సిటీ, వాసవి నగర్, గుంటూరు మునిపల్ కార్పొరేషన్ పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం.3/బి మరియు 3/సి1 నందు మొత్తం 3927.28 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలములో 33.33 చ॥గ॥లు రోడ్డు వెడల్పుకు వదిలిపెట్టిన తరువాత మిగిలిన 3893.95 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన "మహావీర్ ఎంపైర్" పేరుసగల అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** డి.నెం.8/ఎ యొక్క ఆస్తి 158'-8", **దక్షిణం:** మహావీర్ ఎన్‌క్లేవ్ కు చెందిన ఆస్తి 85'-9", **మరలా తూర్పు :** మహావీర్ ఎన్‌క్లేవ్ కు చెందిన ఆస్తి 84'-0", **మరలా దక్షిణం :** రోడ్డు 30'-0", **పడమర :** మహావీర్ విల్లాకు చెందిన ఆస్తి 84'-0", **మరలా దక్షిణం :** మహావీర్ విల్లాకు చెందిన ఆస్తి 85'-9", **మరలా పడమర :** డి. ప్రభాకరరావు మరియు ఎ. బ్రహ్మయ్యకు చెందిన ఆస్తి 163'-3", **ఉత్తరం :** జి. పోతురాజుకు చెందిన ఆస్తి 202'-8". ఈ హద్దుల మధ్యగల 3893.95 చ॥గ॥లు లేదా 3255.85 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలం, దీనిలో
షెడ్యూలు బి: (ది.19-04-2024 నాటి రిజిస్టర్డ్ సేల్ సర్టిఫికెట్ నెం.2002/2024 ప్రకారం) పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తిలో 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల అవిభాజిత అనిర్దేశిత మరియు విభజించుటకు వీలులేని వాటాతోగల స్థలము సందలి "మహావీర్ ఎంపైర్" బ్లాక్-1 సందు 4వ అంతస్తు లోని 1116 చ॥అ॥ల ప్లింత్ ఏరియా విస్తీర్ణం (కామన్ ఏరియాలతో సహా) గల ఒక 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.501 అన్ని ఉమ్మడి మరియు జాయింట్ హక్కులతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులు, సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో కలదు. పైన తెలిపిన వాటా స్థలమునకు **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.502 మధ్య గల ఓపెన్ టు స్కై; **దక్షిణం:** గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము; **పడమర:** గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము; **ఉత్తరం:** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.503 మధ్య గల ఓపెన్ టు స్కై మరియు ఉమ్మడి మెట్లమార్గము.
ప్రదేశం : గుంటూరు, తేది : 20-01-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఎసిపిసి, గుంటూరు.

చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మంగళవారం మృతి చెందాడు. సోమవారం ప్రధాన రహదారిపై గామాలపాడు వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓర్సు సాంబశివరావు (34)కు అతి వేగంగా ఓ కారు వచ్చి ఢీ కొంది. దీంతో తీవ్ర గాయాలైన అతన్ని గుంటూరు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ పాపారావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పొగాకు బార్నీ దగ్ధం

విశాలాంధ్ర-నూజెండ్ల: పువ్వాడలోని కొత్తపాలెంలో అనుమోలు రమణారెడ్డి పొగాకు బార్నీ దగ్ధమై సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు తెలిపారు. వివరాలను పరిశీలించగా అనుమోలు నాగేశ్వరరావుకు సంబంధించిన పొగాకు బార్నీని అనుమోలు రమణారెడ్డి లీజుకు తీసుకొని బార్నిని సాగించుకుంటున్నాడు. మంగళవారం ఉదయం బార్నిలోని పొగాకు కర్రలు కాలే గొట్టాల మీద పడడంతో బార్నిలోని పొగాకు, బార్ని కడ్డీలు, కర్రలు, గొట్టాలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. రైతులు ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది వచ్చేలోపు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. ఫైర్ సిబ్బంది ప్రభాకరరెడ్డి, కోటేశ్వరరావు, రవికుమార్, భాషా పాల్గొని మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

రిజర్వు మద్యం దుకాణాలకు 5లోపు దరఖాస్తులు

విశాలాంధ్ర-నరసరావుపేట: నూతన మద్యం పాలసీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 335 షాపులను ప్రభుత్వం రిజర్వ్ కేటగిరీకి కేటాయించగా పల్నాడు జిల్లాలో 13 షాపులు రిజర్వ్ అయ్యాయని నరసరావుపేట ఎక్సైజ్ సూపరెంటెంట్ కే మణికంఠ అన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఎస్ మణికంఠ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 13 మద్యం దుకాణాలను రిజర్వుడ్ కేటగిరీకి కేటాయించగా వీటిలో 9 దుకాణాలను 'గౌడ' కమ్యూనిటీకి, నాలుగు దుకాణాలను 'గౌడ్' కమ్యూనిటీకి కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి గలవారు కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికెట్ లతో ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గౌడ సంఘానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-మాచర్ల: గీత కార్మికులకు మాచర్ల, దుర్గి పరిధిలో ప్రభుత్వం నుండి మంజూరైన 3 మద్యం దుకాణాలకు దరఖాస్తులు కోరనున్నట్టు మాచర్ల ఎక్సైజ్ సీఐ వెంకటరమణ కోరారు. మంగళవారం సీఐ వెంకటరమణ మాట్లాడుతూ కేటాయింపబడిన 3 మద్యం షాపులను మాచర్ల మున్సిపల్ పరిధిలో 1, రూరల్ పరిధిలో 1 షాపును పెట్టుకోవచ్చన్నారు. దుర్గి మండలానికి కేటాయించిన షాపును, ఆ మండలంలో ఎక్కడైనా పెట్టవచ్చన్నారు. ఈ షాపులకు అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షలు, ఇది నాన్ రిఫండబుల్ అని, ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్జీల స్వీకరణ ఈ నెల 27 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఉందన్నారు. 7న డ్రాలో గెలుపొందిన వారికి అదే రోజు షాప్ కేటాయించ టం జరుగుతుందన్నారు. లైసెన్సుకు 2024-25 సంవత్సరానికి మాచర్ల పట్టణ, రూరల్ పరిధిలోని షాపులకు రు.21 లక్ష 66 వేల 667 ఉంటుందని, 2025-26కి రూ..35, 75000 వేల అన్నారు. దుర్గి మండల పరిధిలోని షాపునకు రూ.18, 33,334 లని, 2025-26 సంవత్సరానికి గాను రు.30, 25000లు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని పల్నాడు జిల్లాకు చెందిన గౌడ కులస్తులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు దారులు వారి నేషనాలిటీ ఇంటిగ్రిటీ, కుల సర్టిఫికెట్ తో పాటు, తహసీల్దారు నుంచి సప్లిమెంటరీ క్యాస్ట్ సర్టిఫికెట్ విధిగా తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు.

లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్య పరిష్కారానికి సహకరించండి

విశాలాంధ్ర-నరసరావుపేట: దశాబ్దాలుగా రైతులు, పేదలు ఎదురుచూస్తున్న లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్యల పరిష్కారానికి సహకరించాలని శ్రీ విద్యాశంకరభారతి స్వామి వారిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభ్యర్థించారు. హైదరాబాదులోని శ్రీ జగద్గురుపుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానంలో శ్రీ విద్యాశంకరభారతి మహాస్వామిని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు సతీసమేతంగా దర్శించుకొని స్వామివారి ఆశీర్వదిచనాలను అందుకున్నారు. ఈ సందర్భంగా లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్యల గురించి స్వామి వారితో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు చర్చించారు.

భర్త చేసిన అప్పులకు భార్య బలి

రూ.15 కోట్ల ఎగనామం మరవక ముందే మరో దుర్ఘటన

విశాలాంధ్ర-దాచేపల్లి: దాచేపల్లి కొట్ల బజారులో ఓ బంగారు నగల వ్యాపారి రూ.15 కోట్లకు పైగా అప్పులు చేసి కుటుంబంతో సహా పరారైన విషయం మరవకముందే మరో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. పేకాట నిర్వాహకుల్లో ఒకరు స్థానికంగా అప్పుల పాలై ఇటీవల గుంటూరుకు మకాం మర్చాడు. అయినప్పటికీ అప్పులోళ్ళు తరచూ ఇంటికి వెళ్లి డబ్బులు ఇవ్వమని అడుగుతున్నారు. ఆ సందర్భంలో వారనే మాటలకు భార్య, పిల్లలు చిన్నబోతున్నారు. భర్త ఇల్లు పట్టకపోవడంతో మానసికంగా కుంగి పోయిన భార్య తనుండే అపార్టుమెంటు పై భాగం నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం గుంటూరులో చోటు చేసుకుంది. దీనిపై అక్కడి పోలీసులు కేసునమోదు చేశారు. ఈ దుర్ఘటన దాచేపల్లి, నారాయణపురం అంతటా కలచివేసింది. ఈ విధంగా భర్త చేసిన అప్పులకు భార్య బలైంది. రూ.లక్షల్లో అప్పులు ఇచ్చిన వారంతా గుండెలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. వీటి ప్రభావం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని వ్యాపార వర్గాలపై పడింది. బంగారు నగల వ్యాపారికి సంబంధించిన ఈ ఐపీ వ్యవహారం ఇప్పటిది కాదు. దాదాపు 3 నెలల నుంచే సాగుతున్న ఈ ప్రక్రియ తోటి కొంత మంది వ్యాపారస్తులతో పాటు అతని సన్నిహితులకు తెలియంది కాదేమో. ఐపీ నోటీసులు కూడా నాలుగైదు రోజుల్లో వస్తాయని భావిస్తున్నారు. ఈ ఐపీ దాఖలాలు కొట్ల బజారులో కొత్తేమీ కాదు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలకు చెందిన ఐదుగురు వ్యాపారులు రూ.కోట్లలో ఐపీలు పెట్టి వెళ్లిపోయిన విషయం విదితమే. కాలక్రమంలో వారిలో ఒకరిద్దరూ మళ్ళీ వచ్చి దాచేపల్లి, నారాయణపురం ప్రాంతాల్లోనే ఉంటున్నారు. ఇటీవల ఇదే కొట్ల బజారులో మరో వ్యాపారి రూ. కోటికి పైగా ఎగనామం పెట్టాలని చూస్తే కొంత మంది కూర్చొని పంచాయితీ పెట్టి రూపాయికి 22 పైసల చొప్పున ఇప్పించారు. మళ్ళీ అతను యధావిధిగా వ్యాపారం నడుపుకుంటున్నాడు. చీటిపాటల నిర్వాహకులు కూడా ఐపీ పెట్టిన వారిలో ఉన్నారు. అందులో ఒక మహిళ సహా ఒకరిద్దరు ఉన్నారు. ఈమె విషయంలో బాధితులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ వడ్డీలు, అధిక వడ్డీలకు ఆశపడి అప్పులు ఇస్తున్న వారే తరచూ మోసపోతున్నారు. పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు, వ్యవసాయ పెట్టుబడుల కోసమని ఇతరుల వద్ద డబ్బు దాచి పెట్టుకున్న వారే నమ్మి నష్టపోతున్నారు. దీని ప్రభావం కొట్ల బజారులో అన్ని వర్గాలకు చెందిన వ్యాపారులపై పడింది. అప్పులు ఇచ్చిన వారంతా తీసుకున్న వారిపై తాజాగా వత్తిడి చేస్తున్నారు. బంగారు నగల వ్యాపారి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాపున ప్రజలు ఆశ, అత్యాసకు పోకుండా పోస్టాఫీసుల్లోను, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోను దాచుకున్నట్లయితే తమ డబ్బుకు భద్రత, రక్షణ ఉంటుందని ఇప్పటికైనా గుర్తించాలి.

వీఎస్‌ఆర్ & ఎన్‌వీఆర్ కళాశాలలో ఫౌండర్స్ డే

విశాలాంధ్ర-తెనాలి : వియస్ఆర్ & ఎన్‌వీఆర్‌లో ఫౌండర్స్ డే మంగళవారం నిర్వహించారు. నన్నపనేని వెంకట్రావు 45వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నన్నపనేని రాజకుమారి, మంత్రి నాదెండ్ల మనోహర్‌లు ఆయన సమాధి వద్ద పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య నేటి తరానికి అందిస్తున్న వీఎస్ఆర్ & ఎన్‌వీఆర్ కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పేదవిద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఎనాడో కాలేజీ స్థాపించారని, విద్య అందరికి అందుబాటులో ఉండాలనే ధ్యేయంతో నన్నపనేని వెంకట్రావు ఈ కాలేజీ స్థాపించారని చెప్పారు. విద్యార్థులకు మెమోంటోలు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ముకుందరావు, కంఠమనేని సుధాకర్, ధూళిపాల సుధాకర్, కరస్పాండెంట్ సుధాకర్ భాగ్యలక్ష్మి, ఇంజనీరింగ్ కాలేజ్ సిఈఓ ఎన్. భాస్కర్, సుగుణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రనాధ్, ప్రిన్సిపాల్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

అయోటిక్ ఎన్యూరిజం శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నెల్లూరు జిల్లా కావలికి చెందిన రామారావు అనే వ్యక్తి పేర్ల అనేక సంవత్సరాలుగా గుండె సమస్యతో బాధపడుతున్నాడు. దీంతో వైద్య సేవల నిమిత్తం చెన్నై, హైదరాబాద్ వంటి మహా నగరాల్లోని అనేక హాస్పిటల్స్‌ను సందర్శించి చూయించుకున్నారు. అయితే ఆ హాస్పిటల్స్ వారు శస్త్ర చికిత్స చేయాలని, శస్త్ర చికిత్స సమయంలో 100 శాతం ప్రాణాపాయం ఉంటుందని తెలిపారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల ఖర్చవుతుందని పేర్కొన్నారు. రామారావుకు అంత ఆర్థిక పరిస్థితి లేకపోవటంతో తనకు తెలిసిన వారి ద్వారా వికాస్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ సురేంద్ర నాగులపాటిని సంప్రదించారు. దీంతో అతనికి వైద్య పరీక్షలు చేసి శస్త్ర చికిత్స డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చేస్తామని చెప్పటంతో ఆ పేషంట్‌కు ఇష్టంగా పేషంట్ తన బంధు మిత్రులతో సంప్రదించి వికాస్ హాస్పిటల్ నందు శస్త్ర చికిత్సకు ఒప్పుకున్నట్లు తెలిపారు. దీంతో క్లిష్టతరమైన శస్త్ర చికిత్స దాదాపు 10 గంటల పాటు నిష్ణాతులైన వైద్య బృందం డాక్టర్ సురేంద్ర నాగులపాటి, డాక్టర్ సురేష్ రెడ్డి, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ కనకదుర్గల ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవంతం చేసినట్లు తెలిపారు. పూర్తి ఆరోగ్యంతో ఉండటం వల్ల మంగళవారం డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ సురేంద్ర చెప్పారు. అనంతరం పేషంటు మాట్లాడుతూ వికాస్ హాస్పిటల్ పునర్జన్మ నిచ్చిందని, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ తనకు ఆర్థిక ఒత్తిడిని తగ్గించిందని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి తనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనస్థీషియా డిపార్ట్‌మెంట్ హెచ్ఓడీ డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ థియేటర్, ఐసీయూకి సంబంధించిన అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి క్రిటికల్ కేసునైనా హ్యాండిల్ చేయగలిగిన సామర్థ్యం కలిగిన స్టాఫ్ ఉండడం వల్లనే ఇలాంటి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను చేయగలిగినట్లు పేర్కొన్నారు. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నరసింహమూర్తి సాతులూరి మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య బృందం వికాస్ హాస్పిటల్ నందు ఉన్నారని, అన్ని రకాల శస్త్ర చికిత్సలను అర్హులైన వారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు కూడా ఉన్నారు.

తరలివచ్చిన వలస కూలీలు

విశాలాంధ్ర-తాడికొండ : మిర్చి కోతలు ప్రారంభం కావడంతో ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా వలస కూలీలు తరలివచ్చారు. ప్రధానంగా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వలస కూలీలు తరలివచ్చారు. రైతుల పంట పొలాలు, గట్లు, పశువుల సావిల్లో గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్నారు. మిరప కోతలు ముమ్మరంగా కొనసాగుతుంటంతో బ్రతుకుతెరువు నిమిత్తం వచ్చారు. ఈ ఏడాది మండలంలో 2640 ఎకరాలలో రైతులు మిర్చిని సాగు చేస్తున్నారు. మిర్చి కోతలు వేసినందుకు కూలీలకు రైతులు రూ.400 నుంచి రూ.450 చెల్లిస్తున్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, రాజేంద్రనగర్, కాకతీయ వీధి, 3వ లైను కాపురస్తులు **వాసిరెడ్డి వీరయ్య గారి కుమార్తె వాసిరెడ్డి భ్రమర అలియాస్ భ్రమరాంబ (సెల్: 9399990404, 9849913944)** అను నేను తెలియజేయునది- నా పేరిట గుంటూరు సిటీ, జెకెసి కాలేజీ రోడ్డు బాపతు కొరిటెపాడు **డి.నెం.240** నందలి **చ.గ.812ల** ఆస్తికి సంబంధించి **ది.14-06-2005న** శ్రీ గుంటూరు ఎస్ఆర్ఓ. నందు రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.12370/2006రు ఒరిజినల్‌ను ది.09-01-2025న** రేపల్లె టౌన్‌లో నా బంధువుల ఇంటికి వెళ్లినాను. అంతట సదరు దస్తావేజు జిరాక్సు అవసరమైన రేపల్లె టౌన్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్లుచుండగా ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

టు, తేదీ: **28-01-2025**

1. శ్రీ శ్రీసుహాస్ మునుగోటి తండ్రి శ్రీ విద్యాసాగర్ మునుగోటి...రుణగ్రహీత
2. శ్రీ విద్యాసాగర్ మునుగోటి, తండ్రి తిరుపతిరాయుడు, ...సహ-రుణగ్రహీత
3. శ్రీమతి లీలావతి మునుగోటి, ... సహ-రుణగ్రహీత

అందరి నివాసం: ఆర్/ఓ. ఫ్లాట్ నం.308, ఎ బ్లాక్ సంస్కృతి, అమరావతి రోడ్డు, గుంటూరు, ఎపి-5212034.

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం

రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VWD/IBPT/A000000134

డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ప్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-

1. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) ద్వారా తేదీ: **26-07-2024** న రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి'లో ప్రచురించిన **23-07-2024** నాటి స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు.
2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ23,00,000/- (ఇరవైమూడు లక్షల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు. సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ: **15-02-2025** మరియు వేలం తేదీ: **17-02-2025.** వేలం నోటీసు తేదీ: **29-01-2025** న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా **'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'** మరియు **'విశాలాంధ్ర'లో** కూడా ప్రచురించబడింది.
3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **24-01-2025 నాటికి రూ.49,59,214/- (నలభై తొమ్మిది లక్షల యాభైతొమ్మిది వేల రెండువందల పధ్నాలుగు రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన 15 రోజులలోపు చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది.

ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు సిటీ, నల్లపాడు రోడ్డు, నల్లపాడు గ్రామంలోని ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, డి.నం.లు 159,160,168, 173 & 174, ఇందులో 108 చదరపు గజాల విస్తీర్ణం, అసెస్‌మెంట్ నం.1021122358, డోర్ నం.26-46-137ఎల్, ఎల్‌ఐజి హౌస్‌నం.137 భవనం. హద్దులు: తూర్పు: ఎల్‌ఐజి హౌస్‌నం.138 యొక్క ఆస్తి, దక్షిణం: 33 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ఎల్‌ఐజి హౌస్ నం:136 యొక్క ఆస్తి, ఉత్తరం: ప్రైవేటు ఆస్తి. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులు మరియు తత్సంబంధ వస్తువులతోపాటు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తు ఎసిసి షీట్ ఇల్లుతో 108 చదరపు గజాలు లేదా 90-58 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం.

మీ విశ్వాసపాత్రుడు,
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
(అధీకృత అధికారి)

సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మంగళవారం మున్సిపల్ అధికారులతో కలిసి 23వ వార్డులో పర్యటించారు. అయితే 23వ వార్డు మహిళలు పలు సమస్యలతో స్వాగతం పలుకుతూ అధ్వానం గా మారిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీలను చూపెట్టారు. ప్రధానం గా పఠాన్ కాసింఖాన్ వీధిలో వైసిపి హయంలో పైపులైన్ అంటూ రోడ్లు డ్రైనేజీ మీద కప్పులు తొలగించి పైపులైన్ వేసిన అనంతరం మరల మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేసారంటూ మహిళలు జీవికి వివరించారు. 23వ వార్డులో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని వార్డు ప్రజలు జీవికి ఏ కరువు పెట్టారు. స్పందించిన జీవి పఠాన్ కాసింఖాన్ వీధిలో తక్షణం రోడ్డు డ్రైనేజీ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కు సూచించారు. ఈ అభివృద్ధి పనులకు 17.50 లక్ష లు మంజూరు చేశారు. అలాగే కొందరు వృద్ధ మహిళలు తమకు పెన్షన్లు మంజూరు కాలేదని పెన్షన్ ఇప్పించాలని కోరగా దరఖాస్తులు చేసుకోవాలని జీవి సూచించారు. అలాగే మరి కొంతమంది మహిళలు రేషన్ సక్రమంగా సరఫరా జరగటం లేదని. రేషన్ దుకాణం ఎప్పుడు తీస్తారో తెలియకుండా ఉందని. ఎమ్మెల్యే జీవికి తెలిపారు. దీంతో రేషన్ సక్రమంగా జరిగేటట్టు చూడాలని ఈసారి తమకు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జీవీ రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు పి.అయూబ్ ఖాన్, షమీం, వార్డ్ కౌన్సిలర్ నన్నేసా, మున్సిపల్ కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, నాయకులు పాల్గొన్నారు.

సేవా సంఘం గౌరవాధ్యక్షునిగా పుల్లయ్య

విశాలాంధ్ర-దాచేపల్లి : నారాయణపురం లోని యోగ విజ్ఞాన సేవా సంఘం గౌరవాధ్యక్షు డిగా నడికుడికి చెందిన నర్రా పుల్లయ్య ఎంపిక య్యారు. ఈ మేరకు మంగళవారం సంఘ సభ్యులు సమావేశమై ఆయనను ఎన్నుకున్నారు. ఇటీవల కొత్త కమిటీని ఎన్నుకున్న విషయం విదితమే.

ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా మధుబాబు

విశాలాంధ్ర-దాచేపల్లి : పిడుగురాళ్ల తహశీల్దార్ మధుబాబు దాచేపల్లి ఇన్‌చార్జ్ తహ శీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ కుటుంబరావు రాజకీయ కార ణాలతో బదిలీ అయ్యారు. తాజాగా బాధ్యతలు అందుకున్న మధుబాబును సిబ్బంది అభినందిం చారు. అనంతరం వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-దాచేపల్లి : మండలంలోని భట్రుపాలెం, పెదగార్లపాడు గ్రామాల్లో మంగళవా రం ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. దూడలు, పశువులకు నట్టల నివారణ మందు పోశారు. పశువులకు చూడి పరీక్షలు చేసి, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. డాక్టర్ నార్ల చెన్నయ్య పాల్గొన్నారు. తొలుత శిబిరానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.

గ్రేటర్ వినుకొండ అభివృద్ధి

విశాలాంధ్ర-వినుకొండ : సీఎం చంద్రబాబు, మున్సిపల్ శాఖమంత్రి నారాయణ సహకారంతో వినుకొండ పట్టణాన్ని గ్రేటర్ వినుకొండగా, రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా

తీర్చిదిద్దుతామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్ అవసరాల మేరకు పట్టణాన్ని నలువైపులా విస్తరిస్తామని, ఆగిపోయిన అమృత్ మంచినీటి పథకం, అర్బన్ హౌసింగ్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంగళవారం వినుకొండలో పలు వార్డుల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పర్యటించారు. స్థానిక 23, 31, 32 వార్డుల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినుకొండ పట్టణం చుట్టుపక్కల పంచాయతీల పరిధిలో ఉండి అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ప్రాంతాలన్నింటి నీ గ్రేటర్ పరిధిలోకి తీసుకుని వస్తామన్నారు.

దీర్ఘకాల వ్యాధులకు హోమియో మందులు ఉపయోగకరం

అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సత్య శ్రీ

విశాలాంధ్ర-నరసరావుపేట: దీర్ఘకాల వ్యాధులకు హోమియో మందులు ఎంతో ఉపయోగకరమని నరసరావుపేట 13వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎన్.సత్య శ్రీ అన్నారు. స్థానిక న్యాయస్థాన భవనాల ఆవరణలో మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ, నర్సరావుపేట న్యాయ వాదసంఘాల ఆధ్వర్యంలో యూని కేర్ హోమియోపతి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని జిల్లా న్యాయ అధికారి సత్య శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల దీర్ఘకాలిక సమస్యలకు హోమియోపతి మందులు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. న్యాయవాద సంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం హోమియోపతి లోనే సాధ్యం అన్నారు. ఎటువంటి అనారోగ్యమైన శస్త్ర చికిత్స లేకుండా నయం చేసుకో వచ్చన్నారు. డాక్టర్ మదీనా అష్రఫ్, డాక్టర్ వెంకటేష్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్ చార్యులు వారి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని న్యాయధికారులకు న్యాయవాదులకు న్యాయస్థాన సిబ్బందికి, కక్షిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయధికారులు పూర్ణిమ, మధు స్వామి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలు పాడి రైతులకు ప్రయోజనకరం

విశాలాంధ్ర-ఈపూరు : గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్యశిబిరాలు పాడి రైతులకు ఎంతో ప్రయోజనకరమని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో మంగళవారం ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని టీడీపీ నాయకులు బెల్లంకొండ సైదులు, రాపర్ల మురళి, బొల్లా సుబ్బారావు, ముద్ద నాగలక్ష్మయ్యలు గో పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శిబిరాల్లో పశు వైద్యులచే ఉచిత వైద్యంతో పాటు తేలికపాటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస్‌మూర్తి మాట్లాడుతూ ప్రధానంగా పశువుల ఆరోగ్యానికి, వాటి ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రణకు పశుపోషణ ఖర్చులు తగ్గించి ఆర్థికంగా అండగా ఉండేదుకు శిబిరాలు, సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండలో శివరాత్రి ఏర్పాట్లపై నేడు సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రసిద్ధ పర్యాటక మరియు పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో వచ్చేనెల 26వ తేదీన శివరాత్రి పండుగ సందర్భంగా నేడు కోటప్పకొండ పై జరగనున్న సమీక్ష సమావేశంలో పల్నాడు జిల్లా ఇన్చార్జ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవదాయ శాఖ మంత్రి అనం రామ నారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు లు పాల్గొంటారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

శ్రీరామప్ప దేవాలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక రామప్పదేవాల యంలో మాసశివరాత్రి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేసి, అమ్మ వార్లకు కుంకుమ పూజచేశారు. అనంతరం గణపతి హోమం, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, పార్వతీ పరమే శ్వర హోమం, శ్రీ రుద్ర హోమం, సరస్వతి బ్రహ్మదే వుని హోమం, ఆంజనేయస్వామి హోమాలు చేశారు. అనంతరం పూజ, హోమం కార్యక్రమాలలో పాల్గొన్న వారికి, ఇతర భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణి చేశారు. కార్యక్రమాన్ని కంభంపాటి యల్లమంద, తుమ్మేపల్లి సత్యనారాయణ, తుమ్మేపల్లి అంకేశ్వర రావు, షరాబు వెంకటరత్నం, వేముల మంగమ్మ, కొత్త సుబ్రమణ్యం, కుమారి, పందిరి సాంబశివరావు, వి సాంబశివరావు, దొండేటి నాగిరెడ్డి, కంభంపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్డీఏ కూటమి సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన 29న మధ్యాహ్నం 3 గంటలకు, జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుందని జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య తెలిపారు. ఎన్డీఏ కూటమి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు కూటమి ప్రభుత్వానికి ఎంతో ఆవశ్యకమని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ని కలిసి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ఎదురుకొంటున్న సమస్యల మీద చర్చించారు. కమిషనర్‌కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ లు ఆదినారాయణ, దేవిక మేడం, ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు రేవిళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె నాగూర్, కమిటీ మరియు కార్యవర్గ సభ్యులు స్వామి,నాసరయ్య, నాగరాజు, ఖాజా, ప్రసాద్, సుబ్రమణ్యం, చిన్న గాలెయ్య, రాముడు, ఖాసిం, రవి, లక్ష్మణ్, సుబ్బారావు, ఖాసిం, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నిర్మల బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి 50 మంది విద్యార్థులకు అబ్దుల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ అధ్వర్యంలో వ్యవస్థాపకు రాలు చందోలు నాగవాణి మంగళ వారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ సిద్దార్థి, వార్డెన్లు సిస్టర్ మాణిక్యం, సిస్టర్ హాబర్ట్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డ్వామా పీడీ

విశాలాంధ్ర-దాచేపల్లి : డ్వామా పీడీ సిద్ద లింగమూర్తి మంగళ వారం పెదగార్లపాడు గ్రామాన్ని సందర్శించారు. రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు రూ.2.30 లక్షలతో నిర్మిస్తున్న మినీ గోకులం పనులను పరిశీలించారు. మరో రూ.15 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మించతలపెట్టిన వీధిని కూడా పరిశీలించారు. అదేవిధంగా తక్కెళ్ళపాడులో మురుగు కాల్వల నిర్మాణానికి గాను పలు వీధులను సందర్శించారు. ఏపీడీ మల్లికార్జునరావు, టీఏ షేక్ మీరావలి, ఫీల్డ్ అసిస్టెంట్లు షేక్ హుస్సేన్, వెంకటేష్ పాల్గొన్నారు.

అందరూ రక్తదానం చేయాలి

విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ నాగభూషణ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూనుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం విద్యార్థులు రక్తదానం చేశారు. యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు జీజీహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ నాగభూషణ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజీకి చెందిన 552 మంది విద్యా ర్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కూచిపూడి: ఫిబ్రవరి 4 నుంచి 6వరకు అవనిగడ్డ నియోజకవర్గం లోని ఘంటసాల మండలం గోగినేని పాలెం శ్రీ.ఎం.జి.రంగా జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగే కృష్ణాజిల్లా గ్రిగ్ పోటీలకు పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ పిఎం శ్రీశ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాకారులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. పామర్రు సబ్ జోన్ 84వ గ్రిగ్ మెమోరియల్ సీనియర్స్, జూనియర్స్ బాలుర ఆటలపోటీలు మండల కేంద్రమైన పమిడిముక్కల (వీరంకిలాకు) లోనిజిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగా యని వివరించారు. ఈపోటీలకు హాజరైన తమ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ ద్వితీయస్థానం సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్స్ అప్పికట్ల రామారావు, మండలి మనోహరిలను ఉప కార్యదర్శి మేకారాణి తదితరులు అభినందించారు.

వృత్తి విద్యాకోర్సులతో భవిష్యత్తు

విశాలాంధ్ర-కూచిపూడి: వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులలో నిబిడ కృతమైన సాంకేతికపరమైన తెలివితేటలు వెలుగులోకి వచ్చి వారు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఐ.టి.ఆర్.సి ఆధ్వర్యంలో సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఆ విద్యార్థులు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అవనిగడ్డ మహేష్, డిజిటల్ అసిస్టెంట్ కంచర్ల నవీన్ కుమార్ లవద్ద సాంకేతికపరమైన అంశాలలో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ వల్లూరు సునీత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

కొండపర్వలో రైతుసదస్సు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: కొండపర్వ గ్రామం లోని రైతుభరోసా కేంద్రంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాఖ సహాయ సంచాలకురాలు కె.శశికళ మాట్లాడుతూ, వరి పంటలో సస్యరక్షణ చర్యలు, అధిక దిగుబడికి పాటించాల్సిన జాగ్రత్తలు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి, ఉద్యానశాఖ అధికారి నరేంద్రకుమార్, డిప్యూటీ తహశీల్దారు హేమంత్‌కుమార్ పాల్గొన్నారు

ఆలయంలో స్వామిజీ పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఆలయంలో పెద్ద ముత్తేవి స్వామిజి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో 108 రోజుల హనుమాన్ చాలీసా పారాయణం మహా యజ్ఞం జరుగుతున్న సందర్భంగా మంగళవారం పెదముత్తేవి ఆశ్రమ పీఠాధిపతి గోరా కృష్ణ స్వామీజీ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ ఆంజనేయస్వామి గీతా మందిరాలను కూడా సందర్శించారు అనంతరం మహా యజ్ఞం జరుగుతున్న ఆస్థానమండపంలో స్వామి వారిని దర్శించి మహా యజ్ఞంలో పాల్గొన్న మహిళా భక్తులను ప్రత్యేకంగా అభినందించారు.

రహదారి డివైడర్ వద్ద అధికారుల విచారణ

తొలగింపు, కొనసాగింపుపై స్థానికుల వాగ్వాదం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట నుంచి రెడ్డిగూడెం, మైలవరం మీదుగా విజయవాడ వెళ్లే ప్రధాన రహదారిపై కూల్చివేతకు గురైన డివైడర్ విషయం విచారించేందుకు మంగళవారం శాఖ ఉన్నతాధికారులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ విచారణ సందర్భంగా రాకపోకలకు అడ్డుగా ఉన్న డివైడర్‌ను పూర్తిగా తొలగించాలని కొందరు, కూల్చిన డివైడర్‌ను కొనసాగించాలని మరికొందరు స్థానికుల మధ్య అధికారుల సమక్షంలో వివాదం చెలరేగి, వాగ్వాదానికి దారి తీసింది. వివరాల్లోకి వెళితే...స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి రెడ్డిగూడెం వైపు వెళ్లే రహదారిలో రాకపోకల సమస్య తలెత్తకుండా గతంలో ర.భ.శాఖ డివైడర్ నిర్మించింది. అనంతర కాలంలో రహదారి ఇరువైపులా దుకాణ సముదాయాలు వెలవటంతో రహదారి ఇరుకుగా మారి, రాకపోకలకు సమస్యగా మారింది. దీంతో కొందరు వ్యక్తులు అడ్డుగా ఉందనే కారణం చూపుతూ డివైడర్‌ను తొలగించే ప్రయత్నం చేయగా, స్థానికులు అడ్డుకోగా, అప్పటికే పాక్షికంగా ధ్వంసమయ్యింది. అధికారుల ఆదేశాలతోనే తాము తొలగించామని వారు చెబుతుండగా, తొలగింపుకు అధికారులు ఎలా అనుమతులిస్తారని స్థానికులు ప్రశ్నించారు. ఈ విషయమై అధికారులకు అర్జీలు పంపటంతో ర.భ.శాఖ ఈఈ ఏడుకొండలు, డీఈఈ గౌతమి, ఏఈలు గాయత్రిదేవి, అచ్చారావులతో కలసి విచారించేందుకు ఇక్కడికి చేరుకున్నారు. తమ సొంత భూమిలో రహదారి వేసుకున్నారని, డివైడర్ కూడా ఏర్పాటు చేసి, తమకే ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ తొలగింపునకు పట్టుబడుతున్నవారు అధికారుల వద్ద వాదన లేపగా, డివైడర్‌ను పునర్నిర్మించి,

ఆక్రమణలు తొలగించాలంటూ కొనసాగింపు మద్దతుదారులు పట్టుబట్టారు. విస్సన్నపేట-రెడ్డిగూడెం రహదారిని రెవిన్యూశాఖతో సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించటంతో వివాదం సద్దుమణిగింది.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధి లోని వేములపల్లి, చిట్టూర్పు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మినుము 40-45 వయస్సు ఉన్నందున రైతులు రాబోయే రోజుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తద్వారా మంచి దిగుబడి సాధిస్తారని తెలిపారు. ప్రస్తుతం లద్దె పురుగు, మారుక మాచ్చల పురుగు, లద్దె పురుగు నివారణకు నొవల్యురాన్ లేదా క్లోరాం ట్రనిల్ ప్రోత్ మందును వేపనూనె తో పాటుగా పిచికారి చేస్తే పల్లాకు తెగులు నియంత్రణ యాజమాన్య పద్ధతులలో భాగంగా పసుపు పచ్చటి మొక్కలు కనిపించిన వెంటనే పారవేయాలన్నారు. అనంతరం వేపనూనెతో పాటుగా ఇమిడాక్లోప్రిడ్ లోవా పిచికారి చేసుకోవాలని తెలిపారు. చిట్టూర్పు సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, వేములపల్లి పంచాయతీ కార్యదర్శి రావులపల్లి సురేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.రవిచంద్ర, బి.పూజిత, రైతులు సూర్యదేవర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

5వేల మందికి మందికి అన్నసంతర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ: రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామివారి దేవస్థానంలో 5000 మంది భక్తులకు అన్నప్రసాదాలను సమర్పించారు. మంగళవారం మాస శివరాత్రి పురస్కరించుకొని ఏకువ జామునే ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ పవన్ కుమార్ స్వామివారికి విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు అన్నాభిషేకం నిర్వహించి విశేషంగా అలంకరించారు ఈ సందర్భంగా భక్తులు విరివిగా తరలివచ్చి లింగాష్టకం లలితా సహస్రనామ పారాయణం సామూహికంగా నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న సంతర్పణలో పాల్గొన్నారు. ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

విశాలాంధ్ర జగ్గయ్యపేట : హైవే మీద గల వెంకట సాయి ఫుడ్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్ నందు విజయవాడ సిపి ఆదేశాలు, నందిగామ సబ్ డివిజన్ ఏసిపి సూచనల మేరకు సిసి కెమెరాల ఏర్పాటు పై సమావేశం జరిగింది. జగ్గయ్యపేట పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో ప్రైవేటు మెడికల్ & హెల్త్ ల్యాబ్‌లు మరియు పలు వ్యాపార, పోలీస్ సురక్ష టీం సభ్యులకు మరియు మెడికల్ ఫీల్డ్ కు సంబంధించిన అన్ని విభాగాల వారితో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో నేరాల నివారణ కోసం సిసి కెమెరాలను ప్రతి షాపులు,ప్రైవేటు హస్పిటల్స్,మెడికల్ ల్యాబ్ ల వద్ద ఏర్పాటు చేసి,నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. పట్టణ యస్ఐ జి రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా 25 కేంద్రాలను గుర్తించామని, ఈ కేంద్రాల నుండి 100 సిసి కెమెరాలను నూతనంగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యస్ఐ2 యం.వెంకటేశ్వరరావు, డాక్టర్స్, మెడికల్,ల్యాబ్ ల యాజమాన్యం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

'సూర్యఘర్' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: ప్రభుత్వం ప్రకటించిన సూర్యఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం విస్సన్నపేటలో పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రెవిన్యూ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేసి, అక్కడ జరిగిన సమావేశంలో ఇంటి వద్ద సౌర విద్యుత్ ఉత్పత్తి, దీన్ని విద్యుత్‌శాఖకు విక్రయించటం ద్వారా ఎలా ఆదాయాన్ని పొందవచ్చనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, విద్యుత్‌శాఖ ఏఈ ఎస్.విజయభాస్కర్, వెలుగు ఏపీఎం జమలయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : న్యాయ వాది బెజవాడ బిక్షమయ్యపై పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీగా తరలి వెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బత్తుల వెంకటరామయ్య, జూనెబోయిన శ్రీనివాసరావు, యర్రమాసు ధనుం జయుడు, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీ నివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, ప్రతాప్ రెడ్డి, జగ్జీవన్ రావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్,శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

దబ్బాకుపల్లిలో పశువైద్య శిబిరం

విశాలాంధ్ర-వత్సవాయి : మండలం లోని దబ్బాకుపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్రమంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కొట్టే నగేష్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా నందిగామ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ మోజెస్ వెస్లీ జగ్గయ్యపేట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయసంచాలకులు భవానీ ప్రసాద్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు నందిగామ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ నాయకులు వెచ్చ అచ్యుత వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: కానూరు పాత రెడ్డిపాలెం కాపురస్తులైన కోమట్ల నాగేందర్ రెడ్డి హఠాత్తుగా మంగళవారం మరణించారు. కానూరు శ్రీ వెంకటేశ్వర పిఏసిఎస్ తరపున కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ చేతుల మీదుగా కోమట్ల నాగేందర్ రెడ్డి భార్య అయిన సరోజినీ కి మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అడపా శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, సుబ్బ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చెబోయిన సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ: జిల్లా పరిషత్ నిధులతో సిసి రహదారి పనులను జడ్పిటిసి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో 4వ వార్డులోని అంకాల దేవర ఆలయం నుండి జిల్లా పరిషత్ నిధులతో 80 మీటర్ల రహదారికి ఐదు లక్షల రూపాయల వ్యయంతో రహదారి పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, 4వ వార్డు సభ్యురాలు కొండవీటి నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రహదారుల పరిశీలన

విశాలాంధ్ర-అవనిగడ్డ: పులిగడ్డలోని సీసీ రహదారులను సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పరిశీలించారు మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ పాతకోటలో 320 మీటర్ల రహదారికి 24 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రహదారులను మంగళవారం పరిశీలించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ కాంట్రాక్టర్ మండలి పవన్ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు గ్రామస్తులు తో పాటు పలువురు పాల్గొన్నారు

సౌర్యశక్తితో ఆర్థిక ప్రయోజనం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి ఇంటికి సౌరశక్తి పెట్టుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శుభసంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనను తీసుకువచ్చినట్లు సబ్ కలెక్టర్ చైతన్య తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచనల మేరకు మంగళవారం సర్కిల్-1 పరిధిలో భవానిపురం శివాలయం సెంటర్ నుండి స్వాతి థియేటర్ వరకు, సర్కిల్-2 పరిధిలో బిఆర్‌టిఎస్ రోడ్డు నుండి గవర్నమెంట్ ప్రెస్ వరకు వీఎంసీ అధికారులు ర్యాలీలు నిర్వహించారు.

పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై 6 రోజుల నైపుణ్యత శిక్షణలో భాగంగా 2వ రోజు వివిధ నాటు కోళ్ల రకాలు, అధిక గుడ్లు, మాంసం కొరకు అభివృద్ధి చేసిన కొత్త కోళ్ల జాతులు, రకాలను, వాటి లక్షణాలను మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్ తెలియజేశారు. కె.వి.కె సమన్వయ కర్త డా" సుధారాణి మొదటి రోజు జరిగిన శిక్షణా తరగతులు గురించి మహిళలను అడిగి తెలుసుకొన్నారు. అజోల్లా పెంపకం ఎలా చేపట్టాలి, వాటి వలన కోళ్ళకు కలిగే ఉపయోగాలు గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, జి. కృష్ణవేణి తెలియజేశారు. కె.వి.కె శాస్త్రవేత్తలు మహిళా రైతులు పాల్గొన్నారు.

అమరావతి వాకర్స్ క్లబ్‌ను సందర్శించిన రామలింగరాజు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్‌ను ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ డీవీయస్ రామలింగరాజు మంగళవారం సందర్శించారు. ఆళ్వార్ దాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మొదటి అధికారిక పర్యటన శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్‌కు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఆళ్వార్‌దాస్ విగ్రహం ఏర్పాటు చేయడం, విశాలమైన వాకింగ్ ట్రాక్, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందని తెలిపారు. డిస్ట్రిక్ట్ వాకర్స్ అదనపు కార్యదర్శి కొండాయగుంట రాము, శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బండారు వెంకటేశ్వరరావు, కార్య దర్శి రాజనాల లక్ష్మీ నాగ శ్రీనివాస్, కోశాధికారి రషీద్, ఉపాధ్యక్షులు కగ్గా శ్రీనివాసరావు, రామిశెట్టి సుధాకర్, బండారు చిన్ని సాంబయ్య, పసుపులేటి విచ్చేశ్వరరావు, బండారు నాగ వంశీ, పోతుల విల్సన్‌రాజు, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

నాటక కళా వైభవానికి ప్రతీక పామర్తి

విశాలాంధ్ర-గుడివాడ: నాటక రంగంలో గుడివాడ ఖ్యాతిని నలుదిశలా చాటి క్రమశిక్షణ గల కళాకారుడు పామర్తి సుబ్బారావు అని, ఆయన గుడివాడ నాటక కళావైభవానికి ప్రతీక అని పలువురు వ్యక్తులు అన్నారు. సోమవారం స్థానిక కైకాల కళామందిరంలోని పామర్తి సుబ్బారావు 21వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత పామర్తి సుబ్బారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో పలువురు మాట్లాడుతూ క్రమశిక్షణ గల కళాకారుడు పామర్తి జీవితం భావితరాలకు ఆదర్శనీయమన్నారు. అనంతరం పామర్తి కుటుంబీకులు జాన్సీ సేవా అవార్డులను పలువురికి అందజేశారు.

సోలార్‌ను ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టణ పురపాలక సంఘ పరిధిలో మంగళవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై మెగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోలార్‌ని ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఖర్చును ఆదా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వర రావు, తహసిల్దార్ మనోహర్, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మునిసిపల్ కమిషనర్, సచివాలయం సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పురపాలక సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సమస్య చిన్నదైనా, పెద్దదైన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సర్కిల్ పరిధిలోని వార్డ్ సచివాలయం సిబ్బంది సమన్వయంతో పని చేసేందుకు సమన్వయ సమావేశం నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ మేరకు సర్కిల్-2 పరిధిలోని 24వ వార్డ్‌లోని 91, 92 వార్డు సచివాలయం ఐజీఎంసీ కాంప్లెక్స్‌లో వార్డు సచివాలయ సిబ్బందితో మంగళవారం జోనల్ కమి షనర్ సమావేశం నిర్వహించారు. సమా వేశం లో 24వ డివిజన్‌లో వార్డు సచివా లయ సిబ్బందికి ఫీల్డులో సమస్యలు తెలుసుకుని వాటికి తగిన పరిష్కారంపై చర్చించారు. సెక్రటరీలందరూ ఒకరితో ఒకరు సమన్వయం చేసుకొని ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమీషనర్ ప్రభుదాసు, వార్డు స్పెషల్ ఆఫీసర్ ఎం.రాజా, డీఈఈ ఈశ్వర్‌రెడ్డి, 24వ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు బియ్యం, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-గంపలగూడెం: పారిశుధ్య కార్మికులను ప్రజలు చులకనగా చూడటం తప్పని వారు ఒక రోజు పని మానేస్తే చెత్త పేరుకుపోయి జబ్బులు వస్తాయని అలాంటి వారిని గౌరవించాలని ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బొడ్డు. మురళీకృష్ణ అన్నారు. .ఆదివారం మండల కేంద్రమైన గంపలగూడెంలో పారిశుధ్య కార్మికులకు బియ్యం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కిరాణంమర్చంట్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రసంగించారు. కరోనా సమయంలో కరోనా వచ్చిన వారి ఇంటి వద్దకు వెళ్లి పారిశుధ్య పనులు నిర్వహించిన ఘనత వారిదేనన్నారు. ఈ సందర్భంగా గంపలగూడెం, తోటమూల లోని పారిశుధ్య కార్మికులకు ఆయన ఆర్థిక సహాయంతో బియ్యం, దుప్పట్లు పంపిణీ గావించారు. కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చారు గుండ్ల. వెంకట సుబ్బారావు ,ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ళ. చిన్న సత్యంబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేములపల్లి .రామకృష్ణారావు, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం వాణిజ్య విభాగం జోనల్ చైర్మన్ నాళ్ళ. లక్ష్మణరావు, మరియు ఆర్యవైశ్య సంఘం మహిళా నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో విద్యార్థుల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో గుడివాడ తాలూక సి.ఐ ఎస్.ఎల్.ఆర్. సోమేశ్వరావు, గుడ్లవల్లేరు ఎస్.ఐ ఎన్.వి.వి. సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విద్యార్థుల భద్రత, సైబర్ మోసాలు, నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత గుడ్లవల్లేరు ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసాలు, నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు కొత్త, కొత్త మార్గాలలో మీ వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారని, ఈ సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్రచారాల ద్వారా మీ యొక్క బ్యాంకు అకౌంట్లను హ్యాక్ చేసి మీ ఖాతాలలో డబ్బులు ఖాళీ చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు మీ భద్రత కూడా చాలా ముఖ్యమని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా మీ బంగారు భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. గుడివాడ సి.ఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరావు మాట్లా డుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఎటువంటి మత్తు పదార్థాలకు, పానీ యాలకు బానిస కాకుండా మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న విశ్వా సాన్ని ఒమ్ముచేయరాదని, మీ లక్ష్యా లను చేరుకోవాలంటే మంచి, చెడు అనే అంశాలలో పూర్తి అవగాహన కలిగివుండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బం ది, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్.రాజశేఖర్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలందు శిక్షణతో కూడిన ఉద్యోగావకాశాలు కల్పించుటకు శుక్రవారం ఈ నెల 31వతేదీన మచిలీపట్నంలోని బైపాస్ రోడ్డు నందు గల కృష్ణవేణి ఐటిఐ కళాశల నందు పరిశ్రమ ఆధారిత స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు డీకే. బాలాజీ తెలిపారు. ఈ డ్రైవ్‌లో హెటిరో ల్యాబ్ లిమిటెడ్ మరియు మిత్ర ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్ తెలిపారు.

ఈ కంపెనీల్లో గల ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ మెకానికల్, ఈఈఈ, ఎంఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు యువకులు మాత్రమే అర్హులని, ఎంపికైన వారికి ఆకర్షణీయ వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకా శాలు కలవన్నారు. మరిన్ని వివరాలకు 9966489796 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

హట్సన్ ఐస్‌క్రీమ్స్ సరికొత్త రికార్డు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ యొక్క ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటీలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించిందని సంస్థ ప్రతినిధులకు ఒక ప్రకటనలో తెలిపారు. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది మరియు ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అధునాతన పరికరాలను కలిగి ఉందన్నారు. హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ చైర్మన్ పద్మశ్రీ ఆర్. జి. చంద్రమోగన్ ఈ మైలురాయి గురించి మాట్లాడుతూ ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడమన్నారు. మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత, స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు గోవిందపూర్ ఫ్యాక్టరీ సౌకర్యం, బాధ్యతాయుతమైన అభివృద్ధి మరియు నాణ్యత హామీ పట్ల మా దృక్పథానికి ఒక సంకేతమన్నారు. అలాగే "గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగామన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్య వినోదాన్ని కలిపి, పిల్లలను స్థిరత్వం మరియు ఐస్‌క్రీమ్ తయారీ ప్రపంచం గురించి ప్రేరేపించేందుకు మేము ఎదురు చూస్తున్నాం." అన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్స్, పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తూ అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందించడంపై దృష్టి సారించి, ఐస్ క్రీమ్ పరిశ్రమలో విశ్వసనీయమైన బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ 3వ ఎడిషన్ ప్రారంభం

విశాలాంధ్ర- గుంటూరు: 'లివింగ్ ఇట్ లార్జ్' యొక్క స్ఫూర్తిని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్ బౌల్డర్ హిల్స్ లో జనవరి 25న గొప్ప ప్రదర్శనతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ యొక్క ఎంతగానో ఊహించిన ప్రారంభాన్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్, గేమింగ్ వినోదాన్ని ఒక చోటకు తీసుకురావడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదించింది. భారతదేశ పు అత్యంత విజయవంతులైన కళాకారుల ద్వారా పెర్ఫార్మెన్స్ లను అనుభవించడానికి వేలాది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పంద నను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్, ఉల్లాసవంతమైన పెర్ఫార్మెన్స్ లు, సాటిలేని ఉత్సాహం యొక్క గుర్తుండిపోయే నైట్ ను అందచేసింది.

దిఖోగే తొ బికోగే ప్రచారాన్ని ప్రారంభించిన అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లలో అమ్మకాల కోసం చిన్న వ్యాపారాలకు అవగాహన కల్పించేందుకు అమెజాన్ ఇండియా ఒక కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారంలో మూడు సృజ నాత్మక, హాస్యభరితమైన వాణిజ్య ప్రకటనలు ఉన్నాయి. దిఖోగే తొ బికోగే పేరుతో రూపుదిద్దుకున్న ఈ ప్రచార కార్యక్రమం విక్రేతలు తమ ఉత్పత్తులను ప్రోత్సహించడా నికి, విక్రయించడానికి అసాధారణ మార్గాలను తీసుకునే విభిన్న దృశ్యాన్ని చూపుతుంది. వీటిలో విస్తృత కస్టమర్ బేస్, భారతదేశంలోని 100 శాతం సర్వీస్ చేయగల పిన్ కోడ్‌లకు చేరుకోగల అవకాశం, 18కి పైగా గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లకు అవకాశాలు ఉంటాయి. ఆన్‌లైన్ అమ్మకాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రభావవంతంగా చేయడం ద్వారా అన్ని పరిమాణాల వ్యాపారాలను శక్తివంతం చేయడంలో అమెజాన్ నిబద్ధతను ఈ ప్రచారం నొక్కి చెబుతుంది.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటి వరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్ ను విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయిన 'ద వన్ అండ్ వోన్లీ' ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఈ టూర్ యొక్క 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది.

అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వప్నమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినో దంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన, ప్రతిభాపరిచే సారాంశాన్ని అత్యంత ప్రసిద్ధి చెందిన స్టైల్ దిగ్గజాలతో కలిసి సంబరం చేస్తోంది.

సామ్‌సంగ్ ఉత్తమ స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎస్25

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సామ్‌సంగ్ అత్యుత్తమంగా తయారు చేసిన ఉత్పత్తి గెలాక్సీ ఎస్25 అని కంపెనీ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ హెడ్ టిఎం రోహ్ తెలిపారు.

"గెలాక్సీ ఎస్25 అనేది కెమెరా, బ్యాటరీ కోసం హార్డ్‌వేర్‌లో సాటిలేని నాయకత్వంతో వస్తున్న అతి సన్ననైన, అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్. ఇది గెలాక్సీలో అత్యుత్తమ పనితీరు కలిగిన కస్టమైజ్డ్ ప్రాసెసర్‌ని కలిగి ఉంది. ఎస్ సిరీస్ యొక్క అత్యుత్తమ కెమెరా అనుభవానికి మరింత కలిపి సుసంపన్నం చేయబడింది.

గెలాక్సీ ఏఐతో, ఏఐ ఆధారిత చిత్ర నాణ్యత, ఇమేజ్ ఎడిటింగ్ సామర్థ్యాలు ఏర్పడతాయి" అని ఆయన తెలిపారు. గెలాక్సీ ఎస్25 అల్ట్రా, గెలాక్సీ ఎస్25ప్లస్, గెలాక్సీ ఎస్25ని ప్రీ-ఆర్డర్ చేయవచ్చని సామ్‌సంగ్ ప్రకటించింది.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–మచిలీపట్నం : నగరంలోని పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, మచిలీపట్నం సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా మంగళ వారం 7వ డివిజన్ చిలకలపూడిలో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ పర్యటిం చారు. చిలకలపూడి పాండురంగ స్వామి దేవాలయం ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డోర్ టు డోర్ పర్యటించి ఇళ్ల యజ మానులు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. హౌస్ హూల్డ్ అందరికి అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. నగరంలో ప్రతి షాపు ముందు తడి, పొడి చెత్తలు వేయుటకు 2 డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తడి, పొడి చెత్తలను వేరువేరుగా మున్సిపల్ సిబ్బం దికి అందించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్ లను ఉపయోగించాలని, షాపుల యజ మానులకు సూచించారు. ప్రతి షాపు నుండి శానిటేషన్ సిబ్బంది వాహనాల్లో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు. పారిశుద్ధ్య పరిస్థితులను ఎప్పటికపుడు పరిశీలించాలని ఆదేశించారు. బందరు ఆర్డీఓ కే. స్వాతి, నగర పాలక సంస్థ కమిషనర్ జాపిరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ: సీపీ

విశాలాంధ్ర–విజయవాడ క్రైం: హైకోర్టు అదేశాల మేరకు మార్చి ఒకటి నుంచి జరిమానాలు మారతాయని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు అన్నారు. ప్రజలకు రోడ్ సేఫ్టీ, భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగమోతు రాజా ఆధ్వర్యంలో మంగళవారం లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నుంచి బందరురోడ్డులోని అంబేద్కర్ స్మృతివనం వరకు సుమారు 200 మందితో రోడ్ సేఫ్టీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీపీ రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి నెలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జరుపుతున్నామన్నారు. హైకోర్టు ఆదేశాలతో హెల్మెట్ ధరించకపోడం, అతీవేగం, ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ లాంటి విషయంలో జరిమానా పెరగటమే కాకుం

డా జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. రవాణా శాఖ నిర్వహిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్, రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ద్విచక్రవాహనాదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని నిబంధన కఠినంగా అమలు చేస్తామన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు, ఏడీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, రవాణా శాఖ అధికారులు, దికృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎన్‌సీపీ విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I **ANUPAMA KAKUMANI** D/o Kakumani Venkateswara Rao residing at Door No 53-4-5-79-11 Near Sunnapubattilu Centre, VIJAYAWADA-520 010. NTR District, Andhra Pradesh. Declare that my father's name were changed as **KAKUMANI VENKATESWARA RAO** (New Name) from old name **KAKUMANI SAMSON,** So in all future Correspondence & Certificates, documents my father's Name as **KAKUMANI VENKATESWARA RAO** (New Name) from old name **KAKUMANI SAMSON,** So note in all my Certificates here after with this New Name as **KAKUMANI VENKATESWARA RAO**

సోలార్ కాంతులతో మెరవనున్న పల్లెలు

విశాలాంధ్ర–గుడ్లవల్లేరు: కృష్ణ గుంటూరు ప్రకాశం జిల్లాలో సోలార్ విద్యుత్ వినియోగించడానికి ఈ నెల వచ్చిన దరఖాస్తులలో గుడివాడ డివిజన్ రెండో స్థానంలో ఉందని ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గ్రామస్తులకు సోలార్ విద్యుత్ వినియోగంపై కలిగే ఉపయోగాలను వివరించేందుకు ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఒక్క నెలలోనే గుడివాడ డివిజన్లో 10 మండలాలకు 33 వేల 392 దరఖాస్తులు సోలార్ విద్యుత్తు వినియోగానికి తమ విద్యుత్ కార్యాలయానికి వచ్చాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, తమ శాఖ ఎస్ఈ ఎం సత్యానందం ఆదేశాల మేరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో పల్లెల్లో కేవలం సోలార్ విద్యుత్తు వెలుగులే

ప్రసరించనున్నాయని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్తో పల్లెల్లో వెలుగులు నింపడం వలన రాబోయే తరాలకు విద్యుత్తు కొరత రాకుండా చేయవచ్చునని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ తోట ఏసుపాదం మాట్లాడుతూ సింగలూరు గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటికి సోలార్ విద్యుత్‌కు కావాల్సిన రుణాలను తమ ఎస్బిఐ శాఖ ద్వారా మంజూరు చేయనున్నామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యుత్తు ఏడి టి కిరణ్ బాబు ఎస్బిఐ గుడ్లవల్లేరు బ్రాంచ్ మేనేజర్ ఎం మనోజ్ కుమార్, విద్యుత్ ఏఈ ఎస్ వర కుమార్, లైన్మెన్ కే సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, ఉప సర్పంచ్ నందం శ్రీనివాసరావు, గ్రామస్తులు నందం చిట్టి, రమణయ్య, అర్జున్ రావు, హనుమంతరావు పైడేశ్వరరావు, నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక మోతాదులో రసాయనాలు పంటకు చేటు

విశాలాంధ్ర – ఘంటసాల: మినుము సాగు చేస్తున్న రైతులందరూ అధిక రసాయన మిశ్రమాలు కలిపి పిచికారి చేస్తున్నారని కెవికె సమన్వయకర్త డా. సుధారాణి అన్నారు. విచక్షణా రహితంగా పిచికారీ చేయడం వలన మొక్కలపైన ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందన్నారు. నిర్దేశించిన మోతాదులోనే వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు.

CHANGE OF NAME

I, Potluri Venkata Satyanarayana Swami (Old Name), S/o. Potluri Venkata Subba Rao, R/o. D.No.1-118, Vennanapudi (V), Nandivada (M), Krishna Dist. A.P. - 521 321. I, declare that I, have changed my name as **POTLURI VENKATA SATYANARAYANA SWAMY** (New Name). Here after my name is known and called as **POTLURI VENKATA SATYANARAYANA SWAMY.**

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా, రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	1. శ్రీమతి రత్న ప్రజ్ఞా ప్రశాంతి కొదాలి, ...రుణగ్రహీత. 2. శ్రీ కొడాలి సత్య ప్రసన్న బాబు, ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. 3-14, వలివర్తిపాడు, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి- 521327. **లోన్ అక్కౌంట్ నం: (AP/VWD/BENZ/A000000062 & AP/VWD/VJDA/A000000292)**	22-08-2024 &రూ.13,71,218/- (పదమూడు లక్షల డెబ్బై ఒక్కవేల రెండు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	25-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : ఐటెమ్ నెం.1 కృష్ణా జిల్లా, గుడివాడ, ఎస్.ఆర్.ఓ. పరిధిలోని గుడివాడ మున్సిపల్ ఏరియాలోని మల్లయ్యపాలెం గ్రామ పంచాయతీ, డి.నెం. 3/73, ఆర్.ఎస్.నెం. 35/4 వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తంగా. కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ పరిధిలో 215 చదరపు గజాలు లేదా 179.76 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: జి. ఉమా మహేశ్వరరావు ఆస్తి, పడమర: పంట బోదె & అవలివర్తిపాడు రోడ్డు ఉత్తరం: ఐటెమ్ నం.2 ఆస్తి దక్షిణం: దస్తావేజుదారు ఆస్తి. ఐటెమ్ నం.: పైన పేర్కొన్న సంఖ్యలో 53 చదరపు గజాలు లేదా 44.31 చదరపు మీటర్ల ఆస్తి. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: పంటబోదె, & అవలివర్తిపాడు రోడ్డు, ఉత్తరం: ఎం విజయ కుమారి ఆస్తి దక్షిణం: కె సత్య ప్రసన్న బాబు ఆస్తి.		
2	1. శ్రీ సురేశ్‌కుమార్ యర్రమల ... రుణగ్రహీత. 2. శ్రీ సుబ్బారావు యర్రమల ...సహ-రుణగ్రహీత. 3. శ్రీమతి వెంకటేశ్వరమ్మ యర్రమల ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:19/16, కార్మిక నగర్, రామ రైస్ మిల్ దగ్గర, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521301.రుణఖాతా సంఖ్య: **AP/VWD/VJDA/A000000379.**	26-09-2024, & రూ.9,47,240/- (తొమ్మిది లక్షల నలభై ఏడువేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే)	24-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : ఐటెమ్ నెం. 1 (1646/1991) కమిషనర్, గుడివాడ మునిసిపాలిటీ జారీ చేసిన ఎండార్స్‌మెంట్ బేరింగ్ ఆర్‌ఓసి నెం. 382/2022/జి3 తేదీ. 23.02.2022 ప్రకారం కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ డిస్ట్రిక్ట్, గుడివాడ మునిసిపల్ ప్రాంతం, గుడివాడ, కార్మిక నగర్, వార్డ్ నెం. 19లో ఉన్న పాత అసెస్‌మెంట్ నెం. 29, పెద ఎరుకపాడు, ఆర్.ఎస్.నెం. 3/1, డోర్ నెం. 19/5, 16, పాత అసెస్‌మెంట్ నెం. 13511, కొత్త అసెస్‌మెంట్ నెం. 1068010122, అన్ని అనుభవ హక్కులతో 200 చదరపు గజాలు లేదా 167.22 చదరపు మీటర్ల స్థలం. సరిహద్దులు : తూర్పు: యర్రమల వెంకటేశ్వరమ్మ ఆస్తి, దక్షిణం: మురుగు కాలువ (పంటకాలువ), పడమర: మద్ది కోటయ్య ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ బజార్. ఐటెం నెం:2 (1647/1991) కమిషనర్, గుడివాడ మునిసిపాలిటీ జారీ చేసిన ఎండార్స్‌మెంట్ బేరింగ్ ఆర్‌ఓసి నెం. 382/2022/జి3 తేదీ 23.02.2022 ప్రకారం కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ డిస్ట్రిక్ట్, గుడివాడ మునిసిపల్ ప్రాంతం, గుడివాడ, కార్మిక నగర్, వార్డ్ నెం. 19లో ఉన్న టి.ఎస్.నం. 29, పెదఎరుకపాడు, ఆర్.ఎస్.నం.3.1లో, డోర్ నంబర్ 19/15, 16 పాత అసెస్‌మెంట్ నంబర్ 13511లో, కొత్త అసిస్టెంట్ నంబర్ 1068010122లో 110.0 చదరపు గజాలు లేదా 92.02 చదరపు మీటర్ల ఆర్‌సిసి డాబా ఇల్లు ఉన్న స్థలం. సరిహద్దులు: తూర్పు: గుమ్మడి భూషణం ఆస్తి, దక్షిణం: మురుగు కాలువ (పంటకాలువ) పడమర: యర్రమల సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ బజార్, మొత్తం ఐటెమ్ 1 మరియు ఐటెమ్ 2 కలిపి ఆర్‌సిసి డాబా ఇంటితో పాటు మొత్తం 310.0 చదరపు గజాల విస్తీర్ణం.		
3	1. శ్రీ తిరుమలరావు కొణతం... రుణగ్రహీత. 2. శ్రీ మతి లిఖిత గోధా కొణతం ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:16/230-5-1, ఎస్ఆర్ఎంటి రోడ్డు, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000560 & CO/CPC/CPOF/A000001679.**	17-09-2024 & రూ.29,43,636/- (ఇరవై తొమ్మిది లక్షల నలభైమూడు వేల ఆరువందల ముప్పైఆరు రూపాయలు మాత్రమే	24-01-2025
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : కృష్ణా జిల్లా, గుడివాడ రూరల్ మండలం మరియు సబ్ రిజిస్ట్రీ, బిళ్లపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నం: 51/1, డోర్ నం:1/83లో 213 చదరపు గజాలు లేదా 178.08 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: పసలాల సరస్వతి స్థలం, దక్షిణం: పంటబోదె, పడమర: టి.రంగమ్మ అలియాస్ రంగనాయకమ్మ స్థలం, ఉత్తరం: పంచాయతీ బజార్.		

తేదీ : 29.01.2025, ప్రదేశము : కృష్ణా సం/-(అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గంజాయి కేసుల్లో ఐదుగురి అరెస్టు

విశాలాంధ్ర–విజయవాడ క్రైం: గంజాయి కేసుల్లో ఐదుగురిని టాస్క్‌ఫోర్స్, లా అండ్ అర్డర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 8కేజీల గంజాయి, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.విజయవాడ కుద్దుస్‌నగర్‌కు చెందిన యలగందుల సల్మాన్‌రాజు, విజయవాడ పూర్ణానంద పేటకు చెందిన పాటిబండ్ల క్రాంతి చైతన్య, కేదారేశ్వరపేటకు చెందిన జయరాజు విష్ణు, పెజ్జోనిపేటకు చెందిన పుట్ట రేవంత్ కుమార్, బుడిపోగు మహేష్‌లను అరెస్టు చేశారు.వీరి అక్రమంగా ఏజేన్సీ ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి విజయవాడ తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు.వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. కేసుల్లో అరెస్టు కాకుండా తిరుగుతున్న వీరి పై నిఘా పెట్టిన పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మత్తు పదార్థాలు రవాణా, విక్రయించడం సేవించడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఫోన్ నంబర్ 9121162475 అందించాలన్నారు.

సిటికేబుల్ రామకృష్ణ జయంతి వేడుకలు

గుడివాడ : సిటి కేబుల్ రంగ పితామహుడు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ 61వ జయంతిని మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని సిటికేబుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సిటికేబుల్ యాజమాన్యం, సిబ్బంది రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిటికేబుల్ యాజమాన్యం కొల్లి నారాయణప్రసాద్, ఇడుపుగంటి అర్జున రావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం లేని నాటి రోజుల్లో కేబుల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి అతి పిన్న వయస్సులో సిటికేబుల్‌కు బీజం వేసిన గొప్ప వ్యక్తి రామకృష్ణ అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరి ఇంటికి వినోదం అందించెల ఆయన చేసిన కృషిని మరవలేమని కొనియాడారు. నాడు ఆయన కృషి ఫలితంగా నెలకొల్పిన సిటికేబుల్ ద్వారా నేడు లక్షలాది మంది స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ఆయన ప్రయాణం నేటి యువతరానికి స్ఫూర్తి అన్నారు. కేబుల్ రంగంలో సాంకేతికంగా మనం ఎంత అభివృద్ధి చెందిన కేబుల్ రంగ పితామహుడు అయిన పొట్లూరి రామకృష్ణ సేవలను ఎన్నటికీ మరువలేమని అన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/Dispute. No. 04 of 2024

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kanaka Rao, Son of Anjaneyulu ...**DISPUTANT**

AND

Poranki Azad Varma and others ... OPPONENTS

To,

1. Nagasuri Narasimha Murthy, S/o. Koteswara Rao, Resident of D.No. 1-125/1, Plot No. 67, FCI Colony, Jakkampudi Road, Opposite to Kanakadurga Temple, Ambapuram Post, NTR District-521228. **(Opponent No. 2)**

2. Tammana Amarnath, S/o. Durga Prasad Rao, Resident of D.No. 40-5/3-6/1, Syam Nagar, Tikkle Road, Vijayawada-10. **(Opponent No. 3)**

... Opponents No. 2 and 3)

Please take Notice that the above Claim petition had filed for Recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **07-02-2025** for your appear-ance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the **Claim on 07-02-2025 at 10- 30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment : 07-02-2025

A. Prasoon Kumar, Advocate, 5-449/3, Sri Ramachandra Nilayam Yanamalakuduru, Vijayawada-7

సీసీ కెమెరాలతో అక్రమాలు గుర్తింపు

విశాలాంధ్ర-వత్సవాయి: మూడో నేత్రంతో అన్యాయాలు, అక్రమాలను తేలికగా కనిపెట్టవచ్చని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలోని పోలీస్ స్టేషన్లో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నిఘా మరింత పటిష్టంగా ఉంటుందని సీసీ కెమెరాలకు ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

విశాలాంధ్ర-పెదపారుపూడి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెదపారుపూడి ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మికి కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆమెకు శాలువా, పూలమాలలతో ఘనంగా మంగళవారం అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ), పంచాయతీరాజ్ ఏఈ డి రామ్మోహన్, ఎంఈఓ -1 బి శ్రీనివాస్, ఎంఈఓ - 2 వి సురేష్, సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, టైపిస్ట్ ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పంటలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలో గొట్టుముక్కల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంట నమోదు అవశ్యకత, నేల సంరక్షణ, నాణ్యమైన పంటలను సాగు చేయడం ద్వారా అధిక లాభాలను పొందడం, సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుల కె.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉద్యోగం సాధించవచ్చు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పాఠశాల స్థాయిలో ఎన్‌సీసీ నేషనల్ కేడెట్ కార్ప్స్ శిక్షణలో 'ఏ' భవిష్యత్ లో సైన్యంలో ఉద్యోగం పొందేందుకు ఉప యుక్తంగా ఉంటుందని 17 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే అన్నారు. విద్యా ఉద్యోగాల్లో నిర్వహించే ప్రవేశ పరీక్షలకు బోనస్ మార్కులివ్వబడతాయన్నారు. ఎన్‌సీసీ యూనిట్ల తనిఖీలో భాగంగా విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఆన్‌లైన్‌లో కేడెట్ రిజిమెంటల్ నంబర్ నమోదు, బ్యాంకు అకౌంట్ విధిగా ఉండాలన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన కవాతును ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇంకా సుబేదార్ మేజర్ మహేంద్ర సింగ్, కేర్‌టేకర్ సందీప్‌కుమార్, స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నిరసన

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: ఏరుకుళ్ళు తెగులు వలన నష్టపోయిన మిర్చి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్ పేట, తక్కెలపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో మిర్చి పంట ఏరుకుళ్ళు తెగులు సోకి పంట ఎండిపోయింది. రైతులకు చేతికి అందిన పంట నష్టపోవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, శాసనసభ్యులు శ్రీరామ్ రాజ గోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, హార్టికల్చర్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగమణి, కోటా కృష్ణ, దంతాల నరేంద్ర, రావెళ్ళ శేషు, వివి రాంప్రసాద్, కే వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, రామచంద్రున్నపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు పుట్టం అనంత రాములు, ఆరెగడ్డ పెద్ద వెంకయ్య, రాయల నరసింహారావు, కమ్మలపల్లి అప్పారావు, సుక్క యాకోబు, బొల్లు నాగేశ్వరరావు, మద్దుల శ్రీనివాసరావు, మద్దుల లక్ష్మణ, కమ్మలపల్లి వినోద్, సుక్క రాజు, సుక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చలనచిత్రాలకు మాతృక రంగస్థలం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: చలన చిత్రాలకు మాతృక రంగస్థలం అని, సమాజానికి చైతన్య కారకాలు నాటికలని, నవ సమాజ నిర్మాణానికి సోపానాలే నాటికలని తపస్వి కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ నందమూరి తారక రామారావు కళాపరిషత్ వారి 8వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలలో రెండవ రోజు మంగళవారం హనుమంతరాయ గ్రంథా లయ కళావేదికపై జరిగిన కార్యక్రమాలను ఆంధ్ర నాటక కళా సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ కామినేని పట్టాభిరా మయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా స్వాగత వచనాలను తపస్వి వ్యవస్థాపకుడు సూర్యదేవర జగన్నాధరావు చేశారు. వేదికపై గౌరవ, ఆత్మీయ అతిథులుగా ఆర్ మల్లికార్జునరావు, ఎం సంజీవి, పువ్వాడ సుధాకరరావు, వల్లభనేని రాజేశ్వరి పాల్గొని ప్రముఖ రచయిత డాక్టర్ పొట్లూరు సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. వందన సమర్పణ బోడి ఆంజనేయరాజు చేశారు.

అదే వేదికపై జరిగిన నాటిక ప్రదర్శనలు సమకాలీన సమస్యలను చూపుతూ ప్రదర్శితమయ్యాయి. ప్రథమ ప్రదర్శనగా తపస్వి కల్చరల్ ఆర్ట్స్ సమర్పణలో ఎం సంజీవి నాటికీకరణతో పిళ్ళా నటరాజ్ దర్శకత్వం వహించిన మహాప్రస్థానం నాటిక ప్రదర్శితమైంది.

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని అమలు చేస్తున్నా: యార్లగడ్డ

విశాలాంధ్ర- గన్నవరం: ఎన్నికల ముందు చెప్పిన విధంగా నియోజకవర్గం లోని 15000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానన్నా హామీని నిలబెట్టుకుంటున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం గన్నవరం రోటరీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ మేళా లో పాల్గొనేందుకు నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. అమర్ రాజా గ్రూప్ 1000 ఉద్యోగాలు, గ్రూప్ 100 ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. ఇంటర్వ్యూలో అర్హత సాధించి ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామకపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం జాబ్ మేళా నిర్వహించి 1535 మందికి నాన్ ఐటీ, 72 మందికి ఐటీ ఉద్యోగాలు కల్పించానని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పిన విధం గా 15000 మందికి ఉద్యోగాలు కల్పిస్తానని మాట ఇచ్చానని అదే మాట ప్రకారం పని చేస్తున్నానని చెప్పారు. సూపర్ సిక్స్‌లో భాగంగా గన్నవరం నియోజకవర్గానికి ఇచ్చిన హామీల్లో ఒక హామీ అయిన మల్లపల్లి హామీని ఇప్పటికే అమలు చేశా అని భావిస్తున్నట్లు తెలిపారు.

విదేశాల్లో చదివిన జూనియర్ డాక్టర్లకు పీఆర్ మంజూరు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ: విదేశాల్లో డాక్టర్ కోర్సు చదివి, ఆంధ్రప్రదేశ్‌లో వృత్తిపరమైన అనుభవం పూర్తి చేసిన జూనియర్ డాక్టర్లకు శాశ్వత గుర్తింపు పత్రం వెంటనే మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్ మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్‌లో ఉచిత సీటు రాకపోవడం, ప్రయివేట్ కాలేజీల్లో డబ్బులు చెల్లించే సామర్థ్యం లేక డాక్టర్ కావాలనే కోరికతో ఐదేళ్ల పాటు విదేశాల్లో అష్టకష్టాలు పడి వైద్య విద్యను పూర్తి చేస్తున్నామని తెలిపారు. తరువాత నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత కూడా సాధించామని తెలిపారు. నిబంధన ప్రకారం ఒక ఏడాది పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటెన్సిప్ కూడా పూర్తి చేశాము. చివరి సంవత్సరంలో పరోక్ష తరగతిలో హాజరై పరోక్షంగా వ్రాసిన విద్యార్థులకు ఒక సంవత్సరం మాత్రమే అనుభవం ఉంటుందని తెలిపారు. ప్రత్యక్ష తరగతిలో పరీక్షకు హాజరైన విద్యార్థులకు మాత్రం రెండేళ్ల పాటు అనుభవం ఉంటుందని జూన్ 9 2024 న విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఎన్ఎంసీ స్పష్టంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ సర్టిఫికెట్ కోసం వేలాది మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. మాతోపాటు విదేశాల్లో పూర్తి చేసిన వైద్య విద్యార్థులకు మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ తో పాటు దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు ఇచ్చేశారు. మన రాష్ట్రంలో మాత్రం మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు కాలేదని సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేస్తున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సబబుకాదని అన్నారు. నిబంధనల ప్రకారం మాకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం ఏపీ మెడికల్ కౌన్సిల్ ద్వారా మాకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేసి మా భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఛైర్మన్ నియమించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు సాదిక్ బాబు, సురేష్, ఎఫ్ఎంజీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాగమల్లేశ్వరరావు మృతి కార్మికులకు తీరని లోటు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మున్సిపల్ వర్కర్‌గా ఎంతో పేరు సంపాదించుకున్న ధనికొండ నాగమల్లేశ్వరరావు సోమవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. నాగమల్లేశ్వరరావు సీఐటీయూ అనుబంధ సంస్థ అయిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా కార్మికులకు అనేక సేవలందించారు. పార్థివ దేహాన్ని పలువురు సందర్శించి ఆయన కుటుంబానికి ధైర్యాన్ని నింపి ఆయన ఆత్మ శాంతించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కంట్రోలర్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు, వైసీపీ నాయకులు పేర్ని కృష్ణమూర్తి(కిట్టు), ఏఐటీయూసీ మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు, అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, జాయింట్ కార్యదర్శి కర్నాటి అర్జున్ రావు, మున్సిపల్ వర్కర్స్ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వరరావు, సీఐటీయూ నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, కోసూరు శ్రీనివాస్ రావు, శివ పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

రాష్ట్రాన్ని ఆర్థికంగా అధ్వాన్నం చేయటమే ప్రభుత్వ లక్ష్యమా..?

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బీహార్ కన్నా అధ్వాన్నంగా ఉందని దానిని సరిదిద్దిన తురువాతే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటానికి ప్రయత్నిస్తామని సీఎం చంద్రబాబు చెప్పటం దుర్మార్గమని, తాము ముందునుంచి చేపుతున్న విధంగా గత ప్రభుత్వం,కూటమి ప్రభుత్వం రెండు కలసి ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు,ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ 2022-23 కి ఇచ్చిన ఆర్థిక నిర్వహణ నివేదిక చుస్తే ఆంధ్రప్రదేశ్ అనే రాష్ట్రం దేశంలోనే అధమ స్థాయి ర్యాంకు(17వ స్థానం) రావడం చూస్తుంటే ఇంకో వంద సంవత్సరాలు అయినా మన రాష్ట్రం బతికే పరిస్థితి లేదని అర్థం అవుతుందన్నారు. దొంగలు దొంగలు సమర్థించుకొన్నట్లు రెండు సిండికేట్లు నీతి ఆయోగ్ నివేదిక మీద ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకొంటూ కన్సల్టెంట్స్ రాజకీయాలతో రాష్ట్ర భవిష్యత్తుని చంపేశారు అన్న కఠోర నిజాలను ప్రజలకు తెలియకుండా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రజలకు క్షమాపణ చెప్పి రాష్ట్రాన్ని బతికించడానికి నూతన ఆర్థిక విధానం కోసం అఖిలపక్ష సమావేశం పెట్టే ప్రతిపాదనకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

కల్లు గీత కార్మికుల విభజన సరికాదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : లిక్కర్ షాపులు కేటాయింపుల విషయంలో కల్లు గీత కార్మికులను విభజించడం సరికాదని అఖిల భారత గౌడ్ సంఘం ఛైర్మన్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. గౌడ,శెట్టి బలిజ,ఈడిగ, శ్రీ శైన, యాత, కలాల్, కలారి తదితర కల్లు గీత కార్మిక కుటుంబాలకు చెందిన వారం దరూ 16వ జీవో ప్రకారం సమానమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998 సంవత్సరంలో గౌడ కులంగా నామకరణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ జీవో ప్రకారం రాష్ట్రంలో ఎక్కడ నుంచి అయినా ఆయా కుటుంబాలకు చెందినవారు లిక్కర్ షాపులు పొందేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కల్లు గీత వృత్తి చేస్తున్న వాళ్ళందరూ గౌడ్‌గా పిలవబడాలని, రాష్ట్రంలో ఎక్కడైనా షాపు లైసెన్స్ కొరకు అనుమతి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు.